తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## హౌరా ఎక్స్‌ప్రెస్ రైలుకు...
# తప్పిన ప్రమాదం

గూడూరు, మార్చి 9 ప్రభాతవార్త : గూడూరు రైల్వే జంక్షన్ పరిధిలోని గూడూరు తిరుపతి వెళ్లే రైల్వే మార్గంలో అడవి కాలనీ వద్ద ఆదివారం ఉదయం రైలు పట్టాలు విడిగా ఉన్న విషయాన్ని అటుగా వెళుతున్న గొర్రెల కాపరి గమనించి ఎర్ర టవలు ఎగురు వేయడంతో లోకో పైలట్‌ని స్థానికులు అప్రమత్తం చేయడం జరిగింది. విషయం తెలుసుకున్న రైల్వే సిబ్బంది ఘటన స్థాన చేరుకొని మరో మొత్తం చేపట్టడంతో కొంత మేరకు రైలు రాకపోకలు అంతరాయం ఏర్పడింది. అయితే ఎలాంటి ప్రమాదం జరగకపోవడం రైల్వే అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. రైల్వే పట్టాలు నిజంగా విరిగినాయా లేదా.. దీని వెనక ఏదైనా కుట్ర జరిగిందా అని విచారణ చేపడుతున్నారు.



పట్టాలను పరిశీలించి రిపేర్లు చేస్తున్న రైల్వే సిబ్బంది

## స్థానికేతరు హాకర్లు పై కొరఢా!

**-నేరచరిత్రపై వేలిముద్రలు, ఆధార్ తనిఖీలు**



తిరుమల, మార్చి 9ప్రభాతవార్తప్రతినిధి: పుణ్య క్షేత్రం తిరుమలను మరింత పవిత్రంగా, ప్రశాంతంగా ఉంచేందుకు తిరుపతి జిల్లా పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. తిరుమల పవిత్రతకు భంగం వాటిల్లకుండా, నేరాలు జరగకుండా పూర్తిగా నియంత్రించేందుకు తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు, తిరుమల అడిషనల్ ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్ ఆదేశాలతో తిరుమల సిఐలు విజయకుమార్, రాముడు ఆధ్వర్యంలో పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది బాలాజీనగర్, హెచ్‌టి, ఇతర నివాసప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో స్థానికేతరులు ఎవరైనా నివాస ముంటుండటం, వారి నేరప్రవృత్తి విచారణ, వారి వేలిముద్రలు సేకరణ, ఆధార్‌కార్డు తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో వారికి సంబంధించిన వివరాలు రాబట్టారు. ఎవరైనా పోలీసు నిబంధనలు, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని 2టౌన్ సిఐ రాముడు హెచ్చరించారు. భక్తులను మోసగించినా, అనుమతి లేకుండా లైసెన్స్‌లు లేకుండా హాకర్లుగా వ్యాపారాలు చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు. భక్తులకు ప్రశాంతవాతావరణం కల్పించడం, వారికి పూర్తిభద్రత నివ్వడంతో పోలీసులు అనుక్షణం అప్రమత్తంగా ఉంటారనితెలిపారు. స్థానికేతరులు, అనుమానితులను అదుపులోకి తీసుకుని పూర్తిస్థాయిలో విచారణ చేశారు.

## పోలీసుల ధ్యేయం...
# ప్రజలు సంతోషమే

**- నేరాలు కట్టడి చేసేందుకే నిఘా ఏర్పాట్లు : జిల్లా ఎస్పీ**

తిరుపతి కార్పొరేషన్, మార్చి 9 ప్రభాతవార్త : తిరుపతి ప్రజలు సంతోషమే పోలీసుల ధ్యేయమని, నేరాలు కట్టడి చేసేందుకే నిఘా ఏర్పాట్లు చేస్తున్నామని పోలీసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల తిరుపతి ప్రజలు సంతోషంగా ఉండాలనే లక్ష్యంతో వాకింగ్ చేస్తున్న సమయాలలో పోలీసులు నిఘా ఏర్పాటు చేశారు. మహిళలతో పాటు వృద్ధుల శ్రేయస్సు దృష్ట్యా చైన్ స్నాచింగ్‌లు, నేరాలు కట్టడి చేసేందుకు వాకింగ్ సమయాలలో నిఘా ఏర్పాటు చేశారు. తిరుపతితో పాటు ప్రధాన నగరాలలో ఉదయం, సాయంకాలం వేళల్లో ప్రజలు వాకింగ్ చేసేసువంటి ప్రాంతాల్లో మఫ్టీలో ప్రత్యేక టీంలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజా శ్రేయస్సులో భాగంగా నేరాలు నియంత్రణ చేసేందుకు విన్నూత కార్యక్రమం చేపడుతున్నామన్నారు. వాకింగ్ వచ్చినటువంటి సీనియర్ సిటిజన్ తోపాటు, మహిళలతో పోలీసులు మాట్లాడి వాళ్ళ సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. అంతే కాకుండా ప్రజలు నివసించే ప్రాంతంలో ఆకతాయిల వల్ల గాని, ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో మహిళలు, వృద్ధులు పార్కుల్లో ప్రశాంతమైన వాతావరణంలో గడిపేందుకు వస్తూ ఉంటారు. అలాంటి వారి భద్రత దృష్ట్యా చైన్ స్నాచింగ్లు జరగకుండా నిరోధించాలని అధికారులు తమ తమ పోలీస్ స్టేషన్ పరిధిలోగా పార్కుల నందు ప్రత్యేక టీంలు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉంటారు. మీ పరిసర ప్రాంతంలో ఎం జరిగిన ప్రజలు వేంటనే స్పందించి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. మద్యం సేవించి, గంజాయి సేవించి ప్రజలను ఇబ్బందులు పెడుతుంటే వేంటనే మాకు సమాచారం ఇవ్వండన్నారు. పోలీసులకు సమాచారం ఇచ్చిన వారు వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. తిరుపతి జిల్లాలో వ్యాప్తంగా ప్రజలు స్వేచ్ఛగా ప్రశాంతమైన వాతావరణంలో ఉండాలనే లక్ష్యంతో పోలీస్ పని చేస్తుందని ప్రజలు గుర్తించుకోవాలన్నారు. సమాచారం కొరకు డయల్ 112, పోలీస్ వాట్సాప్ 8099999977 చేయగలరు. మీరు ఎటువంటి సమాచారం అందజేసిన మీ వివరములు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు.



వాకింగ్ చేస్తున్న ప్రజలకు సూచనలు ఇస్తున్న పోలీసు అధికారులు

## నేషనల్ హైవే కనెక్టివిటీని...
# సర్వీస్ రోడ్డుకు కలపాలి

**-కూతవేటు దూరంలో ఆసుపత్రి,కాలేజీలు, కార్యాలయాలు**
**-రోడ్డు దాటడంలో ఇబ్బంది పడుతున్న ప్రజలు**




పూతలపట్టు, మార్చి 9 ప్రభాతవార్త: మండలంపరిధిలో ఉన్న జాతీయ రహదారి కూతవేటు దూరంలో ఉన్న పి.కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రికి బంగారుపాళ్యం టోల్గేట్ దగ్గర నుంచి గాదంకి టోల్గేట్ మధ్య వరకు జాతీయ రహదారిలో పి. కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రి తప్ప ఎలాంటి ఆసుపత్రి సదుపాయాలు లేవు. నిత్యం వందలాది మంది రోగులు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించుకొని వెళ్తుంటారు. కానీ జాతీయ రహదారిలో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వారు పి. కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రికి రావాలంటే రంగంపేట క్రాస్ కొచ్చి సర్వీస్ రోడ్డు నందు పి. కొత్తకోట ఆసుపత్రికి రావాలి లేదా నేంద్రగుంట దగ్గర నుంచి సర్వీస్ రోడ్డు ద్వారా పి.కొత్తకోట ప్రభుత్వాసుపత్రికి రావాలి మధ్యలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన ఎదురైనా రోగి ప్రాణాలకు ముప్పు ఏర్పడే అవకాశాలు సంభవించిన ఘటనలు అనేకమైన ఉన్నాయి. అంతే కాకుండా పి .కొత్తకోట మేజర్ పంచాయతీ అందువల్ల పంచాయతీ నెల మూల నుండి ప్రభుత్వాసుపత్రికి చేరుకునే వృద్ధులు రోగులు మరియు పాకాల మండలం నుండి కూడా అధిక సంఖ్యలో రోగుల ఆసుపత్రికి నిత్యం వచ్చి వైద్యం చేసుకుని వెళ్తుంటారు అంతేకాకుండా పూతలపట్టు మండలంలో అమరరాజా బ్యాటరీస్ మరియు జ్యూస్ ఫ్యాక్టరీస్, కుటీర పరిశ్రమల అనేకమైన ఉన్నాయి. ప్రమాదవశాత్తు అక్కడ ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు వారు ఆసుపత్రికి రావాలంటే రోగి ప్రాణాలు కత్తి మీద సవాల్లా మారుతున్నది దీనిని నేషనల్ హైవే వారు, జిల్లా కలెక్టర్ దృష్టి సారించి రోగి ప్రాణాలను కాపాడవలసిందిగా స్థానికులు ఆరోపిస్తున్నారు. జాతీయ రహదారికి కూతవేటలో మద్యం దుకాణాలు ఉండటం వలన మందుబాబులు రాత్రి పూట రహదారి పైకి వచ్చి మద్యం సేవించడం అలవాటుగా మారింది అందువల్ల పోలీసుశాఖ వారు దీనిపై దృష్టి సారించి రాత్రి పూట పెట్రోలింగ్ చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. అదే సమీపంలో వేము ఇంజనీరింగ్ కళాశాల ఉండడం వలన విద్యార్థులు బస్సు షెల్టర్‌కి రావాలన్న కాలినడకతో వస్తున్నారు జాతీయ రహదారి దాటాలంటే గతంలో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు ఏర్పడ్డాయి. అంతేకాకుండా రాత్రిపూట మహిళలు బస్సు దిగి ధైర్యంగా ఇంటికి వెళ్లాలంటే ఈ నేషనల్ హైవే కనెక్టివిటీ లేకపోవడం వలన మహిళలు భయాందోళనకు గురవుతున్నారు. మందు బాబులు ఆగడాలు ఎక్కువవుతున్నాయి. కావున జిల్లా కలెక్టర్ మరియు నేషనల్ హైవే వారు దీనిపై స్పందించి త్వరగా నేషనల్ హైవే కనెక్టివిటీని సర్వీస్‌లోకి కలపాలని పి.కొత్తకోట ఆసుపత్రికి అనుసంధానమైన పంచాయతీ గ్రామ ప్రజలు పి. కొత్తకోట గ్రామపంచాయతీ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహిళలు ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహించుకొని పి.కొత్తకోట బస్సు స్టాప్ నందు దిగాలన్నా కానీ మరియు చంటి పిల్లల తల్లులు వృద్ధులు అసౌకర్యంగా మారడంతో తీర ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేకాకుండా బస్సు స్టాప్‌కు అనుసంధానంగా సర్వీస్ రోడ్డు ఉంది.కానీ సర్వీస్ రోడ్లోకి ఆర్టీసీ బస్సులు రాకపోవడం వలన ప్రజలు వేసవి, వర్షాకాలాల్లో జాతీయ రహదారిపై నిలబడుకుని అవస్థలు పడే సంఘటనలు కూడా చాలా ఎదురవుతున్నాయి. పి.కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రి నుండి సర్వీస్ రోడ్లో విద్యుత్ స్తంభాలు ఉన్న వెలుగు నింపడానికి విద్యుత్ లైట్లు లేవు. కనీస సదుపాయము సౌకర్యం లేకపోవడం వలన రాత్రి పూట ఆసుపత్రికి వెళ్ళుటకు రోగులు తీవ్ర ఇబ్బందులకు అసహనానికి గురవుతున్నారు. దీనిపై స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధి తక్కిలపాటి సురేంద్ర నాయుడు స్పందించి పి .కొత్తకోట గ్రామంలో ఉన్నటువంటి జాతీయ రహదారిపై ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి హైవే కనెక్టివిటీ కావాలని విద్యుత్ స్తంభాలకి విద్యుత్ వెలుగులు నింపాలని ప్రజలు అసౌకర్యానికి గురి కాకుండా వుండాలని, జిల్లా కలెక్టర్ మరియు నేషనల్ హైవే అధికారులు దీనిపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.

## శ్రీరామ...జై రామ!
# సీతారామ చంద్రమూర్తిగా అభయం

**-తొలిరోజు ప్రశాంతంగా సాగిన తెప్పోత్సవం**



తిరుమల, మార్చి 9 ప్రభాతవార్తప్రతినిధి: ఆదివారం సాయంత్రం చల్లటిగాలులు వీస్తుండగా, వాతావరణం ఆహ్లాదకరంగా ఉండగా సీతాలక్ష్మణ ఆంజనేయస్వామి సమేత శ్రీరామచంద్రమూర్తి అలంకారంలో మలయప్ప తెప్పపై వేంచేశారు. తిరుమలేశుని సాలకట్ల తెప్పోత్సవాల్లో తొలిరోజు ఆదివారం సాయంత్రం సీతాలక్ష్మణ ఆంజనేయస్వామి సమేత శ్రీరామచంద్రమూర్తి ఆలయం నుండి మాఢవీధుల్లో ఊరేగుతూ పుష్కరిణి వద్దకు వేంచేశారు. ఇక్కడ మంగళ వాయిద్యాల నడుమ ఉత్సవమూర్తులను తెప్పపై కొలువుదీర్చారు. పెద్దజీయం గారు, చిన్నజీయంగారు, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు దంపతులు, టిటిడి అదనపు ఈఓచిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఈఓలోకనాథం కర్పూర హారతులిచ్చి తెప్పను కదిలించారు. గృహస్థభక్తులు గోవింద నామ స్మరణలు చేయగా సీతారాములు అధిరోహించిన తెప్ప పుష్కరిణిలో మూడుచుట్లు ప్రదక్షణ చేసింది. అన్నమ య్య ప్రాజెక్టు కళాకారు లు సంకీర్తనలు ఆలపించగా భక్తులు స్వరం కలిపారు. ఈ తెప్పోత్సవంలో ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి, విజిలెన్స్ వింగ్ విఎస్ఓ ఎన్టీవిరామ్‌కుమార్, విఎస్ఓ అల్లం సురేంద్ర,ఆలయ ఏవిఎస్ఓ రాజశేఖర్, తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, 1టౌన్ సిఐ విజయకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## తిష్టవేసిన వారిని... కదల్చలేరా!

**-ఏళ్ల తరబడి ఒకే సీటులో తిష్ట వేసిన వారి మాటేమిటో**
**-ఎస్వీయూలో త్వరలో మూడవ పర్వం బదిలీల ప్రక్రియ**



తిరుపతి విద్య, మార్చి 9 ప్రభాతవార్త: ఎస్వీయూలో అంతర్గత బదిఖీలీలఖిల రెండవ పర్వం పూరైంది.వర్సిటీ అధికారులు ఇప్పటి వరకు రెండు విడతలగా సుమారు 250మంది ఉద్యోగులు స్థాన చలనం కల్పించారు.వర్సిటీ నిబంధన లను తుంగలో తొక్కి తమ అనుచరులకు, అధికార పార్టీ సామాజిక వర్గానికి చెందిన వారిని ప్రాధాన్యతగల విభాగాలలో కూర్చొబెట్టారు.బదిలీల ప్రక్రియలో ఎంతో అనుభవజ్ఞులైన అధికారులు వ్యవహరించిన తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా కొందరు ఉద్యోగులను కనీస పరిజ్ఞానం లేని విభాగాలకు బదిలీ చేయడంపై వర్సిటీ ఉద్యోగులు మండిపడుతున్నారు. బదిలీల ప్రక్రియలో అధికారులకు స్థానిక ప్రజాప్రతినిధులు,మంత్రుల స్థాయి నుంచి ఒత్తిడి రావడం గమనార్హం.మరో ప్రక్క అధికార పార్టీకి చెందిన కొందరు యువనేతలు సైతం బదిలీల ప్రక్రియపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారులను నిలదీసినట్లు సమాచారం.

**-ఏళ్లతరబడి తిష్ట వేసిన వారి మాటేమిటో!**

వర్సిటీలో అంతర్గత బదిలీలు ఉద్యోగులలో ఆగ్రహావేశాలకు తావిస్తున్నాయి. బదిలీకి అర్హులా, కాదా అనే విషయాన్ని సైతం వర్సిటీ అధికారులు పరిగణలోనికి తీసుకోకుండా ఇష్టాను సారంగా పెద్ద సంఖ్యలో బదిలీలు చేపట్టారు. వర్సిటీలో పలు ప్రాధాన్యతగల విభాగాలలో, డీడీఈలో సుమారు 10 నుంచి 20ఏళ్ల పాటు ఒకే సీటులో తిష్టవేసి కూర్చొన్న ఉద్యోగులను కదల్చడానికి సాహసించక పోవడంలో ఆంతర్యమేమిటో అర్థం కాలేదని వర్సిటీలో చర్చజరుగుతోంది. అధికారులనే శాసించే స్థాయిలో తిష్టవేసిన ఉద్యోగులు ఉన్నారని అందుకే బదిలీ చేసేందుకు వెనుకడుగు వేస్తున్నారని ఉద్యోగులు, అధ్యాపకులు చెవులుకొరుకుంటున్నారు.

**-త్వరలో మూడవ పర్వం**

ఎస్వీయూ చరిత్రలో ఇంతపెద్ద ఎత్తున బదిలీలు జరిగిన దాఖలలు లేవు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆగమేగాల మీద వర్సిటీలో బదిలీల ప్రక్రియకు స్కెచ్ వేశారు. ఇప్పటికే రెండు విడదలు పూర్తికాగా మరో విడత అంతర్గత బదిలీలకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. మూడవ పర్వం బదిఖీలీలఖి ప్రక్రియలో ఏళ్లపాటు తిష్టవేసిన ఉద్యోగులను టార్గెట్ చేస్తారా..లేక వారివైపు చూస్తే తమ స్థానాలకే ప్రమాదమని అధికారులు ఊరుకుంటారో వేచి చూడాల్సిందే.



### భారత్ కికెట్ ట్రోఫీ విజయం...
## కోలా మిత్రబృందం విజయోత్సం

ఆదివారం రాత్రి న్యూజీలాండ్‌తో జరిగిన ఫైనల్ పోరులో భారత్ ఐసీసీ ట్రోఫీ-2025ను సాధించడంతో శ్రీకాళహస్తిలో కోలా ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

ప్రభాతవార్త, శ్రీకాళహస్తి

## కుప్పంలో 5.84 కోట్లతో...
# టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్

**-వివిధ ప్రాంతాల్లోని ఆస్పత్రులతో అనుసంధానం**

కుప్పం, మార్చి 9 ప్రభాతవార్త : సిఎం చంద్రబాబునాయుడు కుప్పం నియోజకవర్గ ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. గత జూన్ నెలలో కుప్పం పర్యటన సందర్భంగా సిఎం చంద్రబాబునాయుడు టాటా నెర్ వ్ సెంటర్ ఏర్పాటుచేస్తామని ప్రకటించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో తాజాగా టాటా కమ్యూనిటీ సర్వీసెస్ గ్రూప్‌కు చెందిన డిజిటల్ నెర్వ్ సెంటర్(డిఇఎన్‌సి) కుప్పంలో ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో కుప్పం ప్రజలకు మరిన్ని ఆధునాతన వైద్య సేవలు డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా అందుబాటులో రానున్నాయి. ఈ డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా సాధారణ ఆరోగ్య సమస్యల నుంచి అన్ని రకాల వ్యాధులు చివరకు కేన్సర్ వ్యాధి వరకు చికిత్సలు అందు బాటులో రానున్నాయని సమాచారం. సిఎం చంద్రబాబు నిర్ణయంతో ఈ కార్యక్రమం ద్వారా కుప్పంతో పాటు చిత్తూరు జిల్లా ప్రజలకు సైతం మున్ముందు డిజిటల్ వైద్య సేవలు అందే అవకాశాలు మెండుగా ఉన్నాయి. టాటా గ్రూప్ ఈ సెంటర్‌లను గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు విస్తృతం చేయాలనే లక్ష్యంతో ఏర్పాటుచేస్తోంది. ఈ డిజిటల్ నెర్వ్ సెంటర్ ఏర్పాటు అయితే వివిధ ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులతో అనుసంధానం చేయడంతో పాటు నిష్ణాతులైన వైద్యుల ఆరోగ్య సూచనలు, ప్రజలకు వ్యాధులపై అవగాహన, చికిత్స విధానాలపై అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు, సలహాలను అందించనున్నారు.ఈ డిజిటల్ నెర్వ్ సెంటర్‌ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పిహెచ్‌సి), సబ్‌సెంటర్లతో అనుసంధానిస్తారు. ఈ తరహా వైద్య సేవలు ప్రస్తుతం కర్ణాటక రాష్ట్రం కోలారు జిల్లా, హిమాచల్ ప్రదేశ్‌లోని కులు ప్రాంతంలో టాటా కమ్యూనిటీ సర్వీసెస్ గ్రూప్ అందుబాటులో తెచ్చింది. మూడు రోజుల క్రితం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ కుప్పంలో డిజిటల్ నెర్ వ్ సెంటర్ ఏర్పాటుకు సంబంధించి కుప్పం ఏరియా ఆస్పత్రిలో వైద్యులతో చర్చించారు. ఈ కేంద్రం ఏర్పాటుకు గదులను సైతం పరిశీలించారు. ఈ డిజిటల్ నెర్వ్ సెంటర్ కుప్పంలో ఏర్పాటు అయితే ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందనడంలో సందేహం లేదు. ఏది ఏమైనా కుప్పం నియోజకవర్గంలో అతిత్వర లోనే డిజిటల్ నెర్వ్ సె ంటర్ సిఎం చంద్రబాబు కృషితో ప్రజలకు అందుబాటులో రానుంది.

## గూళ్ళూరు చెరువు నుంచి...
# పుత్తూరుకు తాగు నీరు



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

పుత్తూరు, మార్చి 9 ప్రభాతవార్త : రోజురోజుకీ పెరుగుతున్న పుత్తూరు పట్టణ మంచినీటి అవసరాల కోసం ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ ఒక కొత్త ప్రతిపాదన చేశారు. ఈ ప్రాజెక్ట్ అయ్యే వ్యయానికి సంబంధించి ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు తీసుకొచ్చే ఆలోచన వున్నట్టు ఆయన అధికారులకు తెలిపారు. ఆ మేరకు గూళ్ళూరు చెరువు నుంచి పుత్తూరు పట్టణానికి మంచినీరు సరఫరా చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ పుత్తూరు మునిసిపల్, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం పుత్తూరు పట్టణానికి మూలకోన నుంచి నీరు సరఫరా అవుతోంది. అలాగే పట్టణంలో పలు ప్రాంతాల్లో బోర్లు వేసి నీరు పంపిణీ చేస్తున్నారు. అయితే నానాటికీ పెరుగుతున్న పుత్తూరు పట్టణ అవసరాలకు ప్రస్తుతం అందుబాటులో వున్న నీటి నిల్వలు సరిపోవడం లేదు. భవిష్యత్‌లో మరింత ఎద్దడి ఎదురవకుండా ముందు జాగ్రత్తగా గూలూరు చెరువు నుంచి పుత్తూరు చెరువుకు నీళ్ల సరఫరా చేసి అక్కడ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ద్వారా శుద్ధి చేసి పట్టణ ప్రజలకు సరఫరా చేయాలని ఎమ్మెల్యే ప్రతిపాదించారు. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా గూలూరు చెరువు నుంచి పుత్తూరు చెరువు వరకూ పైప్ లైన్ వేస్తారు. పుత్తూరు చెరువు కంటే గూళ్ళూరు చెరువు సుమారు 30 మీటర్ల ఎత్తులో వుండడం వల్ల గ్రావిటీపై నీరు పుత్తూరు చెరువుకు చేరుతుందని అధికారులు అంచనా వేశారు. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయడానికి మునిసిపల్ కమిషనర్ మంజునాథ్ గౌడ ఆధ్వర్యంలో అధికారులు ప్రయత్నాలు ప్రారంభించారు. అలాగే వేసవి కాలాన్ని దృష్టిలో వుంచుకుని నియోజకవర్గంలోని మండలాల్లో మంచినీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదివారం ఆదేశించారు. సమావేశంలో పుత్తూరు, నింద్ర ఎంపిడిఒలు ప్రసాద్, శివప్రసాద్ వర్మ, నగరి, విజయపురం ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒలు పాల్గొన్నారు.

## హైందవ పరిరక్షణకు...
# అందరూ ఐక్యతగా ఉండాలి



పుత్తూరులో జరిగిన బ్రాహ్మణుల సమావేశం

పుత్తూరురూరల్, మార్చి 9 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా బ్రాహ్మణ సంఘాల సంక్షేమ సమైక్య ఆధ్వర్యంలో ఆదివారం పుత్తూరు శ్రీ గాయత్రి బ్రాహ్మణ భవనంలో జిల్లా సమావేశం గౌరవాధ్యక్షుడు అల్లూరు రామకృష్ణ, కొత్తపల్లి అజయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహణ జరిగింది. ఈ సమావేశంలో తిరుపతి, రేణిగుంట, శ్రీకాళహస్తి, సత్యవేడు, నగరి, సూళ్లూరుపేట, గూడూరు నియోజక వర్గాలు ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రామశర్మ, మల్లికార్జునశర్మ కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఇటీవల రాయచోటిలో రాములవారి ఊరేగింపులో అర్చకులపై చేయి చేసుకున్న వారిపై కఠిన శిక్షించాలని, శ్రీకాళహస్తి పేరరాజు శర్మ వేద పండితులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రికి, డిప్యూటీ సీఎం, దేవాదాయశాఖ మంత్రికి విన్నవించారు. చట్టసభల్లో బ్రాహ్మణులకు ప్రాధాన్యత కల్పించాలని, సంక్షేమమే పరిరక్షణగా ప్రతి నియోజకవర్గంలో గాయత్రి నామ జపం, రాబోవు నామినేటెడ్ పదవుల్లో శ్రీ కొత్తపల్లి అజయ్ కుమార్‌ను కార్పొరేషన్ చైర్మన్‌గా క్రెడిట్ సొసైటీ చైర్మన్‌గా కాని నియమించాలని కోరారు. అలాగే కార్యనిర్వహణ అధికారి శ్రీవేదం హరిప్రసాద్ ప్రతి నియోజక వర్గంలో జరుగు కార్యక్రమాలకు బ్రాహ్మణులు ఐక్యతగా పాల్గొనాలని కోరారు. కొత్తపల్లి అజయ్‌కుమార్ మాట్లాడుతూ త్వరలోనే నూతన జిల్లా కమిటీ ఏర్పాటుకు జరుగుతుందని టాలెంట్ టెస్ట్ ద్వారా విద్యార్థులను ఎంపిక చేసి సమాజానికి సమాజ పరిరక్షణకు చేయూతనందించే విధంగా విద్యార్థులకు ప్రోత్సా హకాల అందించే విధంగా అన్ని నియోజకవర్గాల బ్రాహ్మణ సంఘాలను కోరారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి తులసిరామ్‌శర్మ, కొత్తపల్లి విజయకుమార్, సూళ్లూరుపేట బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సుబ్బా రావు, రేణిగుంట బ్రాహ్మణ సమాజం అధ్యక్షులు రామ్మోహన్, గూడూరు, వెంకటగిరి, తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగులు వేద పండితులు, పుత్తూరు శ్రీ గాయత్రి బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు సెక్రటరీ విజయకుమార్, మాజీ సంఘ అధ్యక్షుడు కె.బాలాజీ, రమేష్, బాలాజీరావు, కిరణ్, సుజాత, సుమన్, మహిళలు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు

కుప్పం, మార్చి 9ప్రభాతవార్త



వేసవి దృష్ట్యా గ్రామాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని ఎంపిపి అశ్విని మురుగేష్ ఆదేశించారు. ఆదివారం మండల కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే మంచినీటి సమస్య పరిష్కారంకు పలుచోట్ల బోర్లు వేయడం జరిగిందన్నారు. ఇంకా గ్రామాల్లో సమస్య తలెత్తితే తగు చర్యలు చేపట్టాలన్నారు. కాగా సమావేశానికి వివిధ శాఖల అధికారులు హాజరుకాకపోవడంతో వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఎంపిడిఒ విజయదత్‌ను ఆదేశించారు. మూడు నెలలకు ఒసారి జరిగే సమావేశానికి కూడా అధికారులు కొందరు హాజరుకాకపోవడం తగదన్నారు. కాగా సర్పంచులు, ఎంపిటిసిలకు సంబంధిం చిన గౌరవభృతి కోసం ప్రజా ప్రతినిధులు ఎవరూ ముందుగానే సంతకాలు పెట్టవద్దని ఆమె సూచించారు. గౌరవభృతి మంజూరయ్యాకనే సంతకాలు పెట్టాలని అలా కాకుండా అధికారులు అంతకుముందే సంతకాలు తీసుకుంటే తాము హైకోర్టును ఆశ్రయిస్తామని ఆమె పేర్కొన్నారు. పలు అధికారిక ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి తమకు ఆహ్వానించడం లేదని ఎంపిపి పేర్కొన్నారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల పురోగతిపై చర్చించారు. సమావేశంలో ఎంపిడిఒ విజయదత్, కో ఆప్షన్ అతహర్, వైస్ఎంపిపి సుగుణ, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి చిత్రకళా పోటీల్లో పూజిత విజేత

యాదమరి, మార్చి 9 ప్రభాతవార్త:

జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకుని సమగ్ర శిక్ష, జిల్లా విద్యాశాఖల ఆధ్వర్యంలో చిత్తూరు లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి చిత్రలేఖనం పోటీల్లో యాదమరి జడ్పీ ఉన్నత పాఠశాల 5వ తరగతి విద్యార్థిని పూజిత మొదటి బహుమతిని గెలుచుకుంది. ఈ మేరకు సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ వెంకటరమణ విద్యార్థిని పూజితకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డివైఇఓ చంద్రశేఖర్, జూరీ కమిటీ సభ్యులు బి.అరుణ్‌కుమార్, మురళీసింగ్, అర్ట్ మాస్టర్ దామోదర్ అచ్చారి, వినాయక అచ్చారి పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి పొందిన పూజితను పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు అభినందించారు.

# వర్గీకరణకు మాలలు వ్యతిరేకం

– గర్జనకు భారీగా తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే పిలుపు

చిత్తూరురూరల్, మార్చి 9 ప్రభాతవార్త:



ఎస్సీ వర్గీకరణకు మాలల పూర్తి వ్యతిరేకమని పూతలపట్టు మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ బాబు పేర్కొన్నారు. చిత్తూరులో ఆదివారం ఓ ప్రైవేటు హోటల్‌లో జరిగిన మాలల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ బాబు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేయకూడదని, క్రిమిలేయర్ అమలు నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ నిర్ణయం అమలు నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23వ తేదీన తిరుపతి మున్సిపల్ మైదానంలో జరుగనున్న రాయలసీమ మాలల సింహ గర్జన కార్యక్రమంలో ప్రతి మాల సోదరుడు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు యమల సుదర్శన్, పుణ్యసముద్రం రవి, ఆసనపల్లి ప్రకాష్, ప్రభాకర్, పరదేశి, ధనంజయ, ఉద్యోగ సంఘాల నాయకులు రాఘవులు, దొరై కన్నన్, గణేష్, లక్ష్మీనారాయణ, జీవయ్య, మధు, దాము, రాజేష్, సత్యనారాయణ, ఇతర మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

# ముంగరమడుగులో పశువుల పండుగ

బంగారుపాళ్యం, మార్చి 9 ప్రభాతవార్త:

మండలంలోని ముంగరమడుగు గ్రామంలో ఆదివారం ఘనంగా పశువుల పండుగ నిర్వహించారు. గ్రామంలోని దేవర ఎద్దులకు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ పురవీధుల్లో పూజలు నిర్వహించారు. అనంతరం పశువుల పరుగు పందెలను నిర్వాహకులు చేపట్టారు. పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ ఈ పశువుల పండుగను తిలకించారు. పరిసర గ్రామాలకు చెందిన వ్యక్తులు తమ పశువులను ఈ పరుగు పందెంలో పోటీకి నిలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన పశువులకు చెందిన రైతులకు ప్రత్యేక బహుమతులను నిర్వాహకులు అందజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు తగు ఏర్పాట్లు చేశారు.

# నెమళ్ల జంటకు చికిత్స

పుంగనూరు రూరల్, మార్చి 9 ప్రభాతవార్త :



మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో అస్వస్థతకు గురైన నెమళ్ల జంటను ఆదివారం ఉదయం ఓ రైతు గుర్తించారు. వెంటనే అటవీ అధికారులకు సమాచారమిచ్చారు. చంద్రమాకులపల్లి బీట్ ఆఫీసర్ కిశోర్ ఘటనా స్థలానికి చేరుకుని వాటిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వాటిని పుంగనూరులోని పశువైద్యశాలకు తరలించి చికిత్స చేయించారు. నెమళ్ళు వడదెబ్బకు గురైనట్లు తెలుస్తోంది.

# నేడు పోలీస్ స్పందన

చిత్తూరురూరల్, మార్చి 9 ప్రభాతవార్త:

ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఎస్పీ మణికంఠ చందోలు ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నుండి చిత్తూరు జిల్లా పాత పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కర వేదిక కార్యక్రమం జరుగనుంది. ఈ కార్యక్రమానికి ప్రజలు హాజరై సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని ఎస్పీ మణికంఠ చందోలు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# వైకాపా బిసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా శేఖర్

పాలసముద్రం, మార్చి 9 ప్రభాతవార్త:



రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బిసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా పాలసముద్రం వైస్ ఎంపిపి శేఖర్ మందడిని నియమిస్తూ రాష్ట్ర వైకాపా అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ జనరల్ సెక్రటరీగా నియమితులైన శేఖర్ మందడి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తనపై నమ్మకం వుంచి అప్పగించిన బాధ్యతగా నిర్వర్తిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్ర వైకాపా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన శేఖర్‌మందడిని మండల వైకాపా అధ్యక్షులు తులసీయాదవ్ అభినందించారు.

# గోసంరక్షణ ట్రస్ట్‌కు లక్ష విరాళం

కాణిపాకం, మార్చి 9 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామి వారి దేవస్థానం లో అమలవుతున్న శ్రీసిద్ది వినాయక గోసంరక్షణ ట్రస్ట్‌కు భక్తులు ఆదివారం లక్ష రూపాయలను విరాళం గా అందించారు. ఈమేరకు ఐరాల మండలం తిరుమలయ్యగారిపల్లెకు చెందిన మేదరమెట్ల మోహన్ నాయుడు కుమార్తెలు శాత్విక, జాహ్నవిలు ఈపథ కానికి ఒక లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. ఈమొతాన్ని దాతలు కుటుంబసభ్యులతో కలసి ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడులకు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# సస్యరక్షణతోనే మామిడిలో అధిక దిగుబడి

తవణంపల్లె, మార్చి 9 ప్రభాతవార్త:



మామిడి పంటకు సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా అధిక దిగుబడి సాధించ వచ్చునని జిల్లా ఉద్యాన అధికారి డి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గాజులపల్లె సమీపంలోని జీసీఆర్ మ్యాంగో ప్యాక్టరీలో మండలంలోని మామిడి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఉద్యానశాఖ ఆధ్వర్యంలో మామిడి పంటలో పూత మరియు పిందె దశలో సస్యరక్షణ చర్యలపై మండలంలోని మామిడి రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మామిడి పంటకు సోకే తెగుళ్ళు వాటి సస్యరక్షణ చర్యలు వంటి వాటి గురించి రైతులకు వివరించారు. ఈఏడాది జిల్లాలకు సబ్సిడి ధరపై రైతులకు మామిడి కవర్లు సరఫరా చేయడానికి వీలుగా 1.90 కోట్లు కవర్లు సిద్ధంగా వున్నట్లు తెలిపారు, మామిడి కాయలు కోడిగుడ్డు ఆకారం సైజు వున్న సమయంలో కవర్లు కట్టడం ద్వారా నాణ్యమైన కాయలు దిగుబడి వస్తుందని మధుసూధన్‌రెడ్డి తెలిపారు. అలాగే రైల్వే కోడూరుకు చెందిన ఉద్యానశాఖ శాస్త్రవేత్తలు సందీప్‌నాయక్, ఎంరామయ్యలు మాట్లాడుతూ మామిడి పూత పిందె దశలో సోకే తెగుళ్ళు వాటి సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో మామిడి గుజ్జు పరిశ్రమల సంఘం నాయకులు బాబి, మామిడి రైతులు పాల్గొన్నారు.

# మధురమైన క్షణాలను గుర్తు చేసుకున్న పూర్వ విద్యార్థులు

తవణంపల్లె, మార్చి 9 ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే వుంటాయి. మళ్ళీ అవన్నీ గుర్తు చేసుకుంటూ 39 ఏళ్ల తరువాత ఆదివారం కలుసుకుని ఆనందంగా గడిపారు మండలంలోని అరగొండ జడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు. 1985-86 బ్యాచ్ పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 39ఏళ్ల తరువాత తాము చదువుకున్న పాఠశాలలో కలుసుకున్నారు. ఈకార్యక్రమానికి అప్పట్లో తమకు విద్యనేర్పిన గురువులు విశ్రాంత ఉపాధ్యాయులు కె.యాగమూర్తి పిళ్ళె, ఎల్.కృష్ణారెడ్డి, సుందర్‌రాజులు, జ్యోతీశ్వరరెడ్డి, వెంటకస్వామి, బాబూసాహెబ్, కృష్ణమూర్తి నాయుడు, లోకేశ్వరి, మొగిలమ్మ, శ్రీదేవిలు హాజరు కాగా వారిని ఘనంగా సత్కరించి వారి నుండి ఆశీస్సులు అందుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమ తల్లిదండ్రులను బాగా చూసుకున్న రోజే వారి చదువులకు సార్థకత అవుతుందన్నారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం కార్యక్రమం నిర్వహకులు కెబి. ఉమాపతి, ధర్మేంద్ర, జయంతిరెడ్డి, మన్నార్ ప్రసాద్, కుమార్‌నాయుడు, రెడ్డిప్రసాద్, మాధవి, కమలాపతి, సుకుమార్, పూర్ణచంద్ర, శ్రీనివాసులు, కృపానందరెడ్డిలతో పాటు విశ్రాంత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జనసేన ఆవిర్భావ సభను జయప్రదం చేయాలి

కుప్పం, మార్చి 9 ప్రభాతవార్త :



ఈనెల 14వతేది కాకినాడజిల్లా పిఠాపురం మందాడలో జరిగే జనసేన 12వ ఆవిర్భావ సభను పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు విజయవంతం చేయాలని కుప్పం జనసేన సమన్వయకర్త డాక్టర్ నరేష్ కోరారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే ఆవిర్భావ సభకు సంబంధించి అధిష్టానం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. సమావేశంలో నేతలు రామూర్తి, వేణు, మునెప్ప, వామనమూర్తి, పవన్ మహేష్, అమీర్, హరీష్, కిషోర్, నవనీత, సురేష్, గణేష్, హంసగిరి, బాలు, పవన్, భాస్కర్, పాండు, చంద్రశేఖర్, రాహుల్ పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

# బృందావన్ పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవం

చిత్తూరురూరల్, మార్చి 9 ప్రభాతవార్త:



చిత్తూరుపట్టణం, సంతపేటలోని బృందావన్ సీని యర్ సెకండరీ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని పాఠశాల వ్యవస్థాపకులు శ్రీమతి శైలజకుమారి,ప్రియతేజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడైతే స్త్రీలు గౌరవింపబడుతారో అక్కడ ప్రశాం తత అభివృద్ధి చెందుతుందనీ, మహిళలు కుటుంబస్థాయి నుంచి ప్రపంచస్థాయి వరకు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారన్నారు. అనంతరం పాఠశాలలలో పనిచేసే మహిళలల సేవలను కొనియాడుతూ వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్యశిబిరానికి అపూర్వ స్పందన

చిత్తూరురూరల్, మార్చి 9 ప్రభాతవార్త:



బిఎస్ఆర్ ఉన్నత పాఠశాల నందు ఆదివారం జిజెఎం చారిటబుల్ ఫౌండేషన్, తిరుపతి అరవింద్ ఐ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరానికి అపూర్వ స్పందన లభించింది. వైద్య శిబిరంలో అరవింద్ కంటి ఆసుపత్రి వైద్యులు డా. తనూజ, సాహిత్యలు కంటి పరీక్షలు నిర్వహించి, దృష్టి లోపాలు వున్న వారిని ఆపరేషన్లకు ఎంపిక చేసారు. ఈ కార్యక్రమంలో ఛారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టరు గురజాల చెన్నకేశవులనాయుడు, తెదేపా జిల్లా అధ్యక్షుడు సిఆర్ రాజన్, సీనియర్ నాయకులు చంద్రప్రకాష్, అధికార ప్రతినిధి వి సురేంద్రకు మార్, మండల పార్టీ అధ్యక్షుడు శశికర్‌బాబు, తెదేపా నాయకులు మనోహర్‌నాయుడు, జయచంద్ర నాయుడు, మేషక్, మోహన్‌రాజ్, రఘు, శ్రీనివాసులు, నీలకంఠనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సాంప్రదాయబద్ధంగా విమాన గోపుర కలశ ప్రతిష్ట

చౌడేపల్లి, మార్చి 9 ప్రభాతవార్త:



స్థానిక రుక్మిణీ, సత్యభామా సమేత వేణుగోపాల స్వామి విగ్రహాల పునఃప్రతిష్టలో భాగంగా 2వ రోజున విమాన గోపుర కలశ ప్రతిష్టను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఉదయాన్నే యాగశాల ప్రవేశము, ప్రధాన కలశాల ఊరేగిం పు, ఆరాధన, వాస్తు హోమము, ప్రధాన కుంభ స్థాపన, అర్చన, ధాన్యాది వాసము, జలాధి వాసము, ప్రధాన హోమాలు, స్నపనతిరుమంజనం, సాయంత్రం యాగశాల ఆరాధన, హోమం, కుంభారాధన, గోపుర కలశప్రతిష్ట, పుష్పాధివాసము, శయ్యాధివాసము, తీర్థ ప్రసాద వినియోగం వంటి కార్యక్రమాలను వేదపండితుల సమక్షంలో జరిగాయి. పట్టణం, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది.

# నీటి సంఘం అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి మృతి

చౌడేపల్లి, మార్చి 9 ప్రభాతవార్త:



పుదిపట్ల చెరువునీటి సంఘం అధ్యక్షుడు ఇ.భాస్కర్‌రెడ్డి మృతి చెందాడు. తేదేపా సీనియర్ నాయకుడు వినోద్‌కుమార్‌రెడ్డి తండ్రి అయిన భాస్కర్‌రెడ్డికి మృదు స్వభావిగా పేరుంది. ఇటీవల జరిగిన చెరువునీటి సంఘం ఎన్నికల్లో ఆయన్ను అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆదివారం తన నివాసం పుదిపట్లలో మృతి చెందాడు. భాస్కర్‌రెడ్డి మృతికి పలువురు రాజకీయ ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు సంతాపాన్ని తెలిపారు

# నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

చిత్తూరు రూరల్, మార్చి 9 ప్రభాతవార్త:



ప్రజా సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ సుమిత్‌కుమార్ సోమవారం కలెక్టరేట్‌లోని నూతన సమావేశభవనంలో ఉదయం 10 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నారు. జిల్లా నలుమూలల నుండి ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై తమ సమస్యలను కలెక్టర్ సుమిత్‌కుమార్ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించుకోవచ్చు. కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరు కావాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. అలాగే నియోజకవర్గ, మండల స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరై ఆ కార్యక్రమానికి హాజరైన ప్రజల సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు.

# వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు

– తెలుగుదేశం, వైకాపా పార్టీలకు ముస్లీం ఐక్యవేదిక పిలుపు

చిత్తూరురూరల్, మార్చి 9 ప్రభాతవార్త:



జాతీయ స్థాయిలో వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లులను నిరసిస్తూ శనివారంముస్లీంఐక్యవేదిక ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ముస్లీం సంఘాల నాయకులు, కార్యకర్తలు చిత్తూరు గాంధీ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లీం ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ ప్రస్తుత ఎన్డీఎ ప్రభుత్వం పార్లమెంటులో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును తీసుకురానుందని, ఈ బిల్లును రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలైన తెలుగుదేశం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు పార్టీలకు అతీతంగా వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమానికి హాజరై వక్ఫ్‌బోర్డు బిల్లు సవరణ డిమాండ్‌తో నిర్వహించిన నిరసనలో పాల్గొన్న ముస్లీంలకు ముస్లీం ఐక్యవేదిక నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# పోరాట పటిమలో ఉక్కు సంకల్పం

-పోలీసు కేసులకు భయపడని నాయకత్వం
-కొటాల మాజీ సర్పంచ్ సింగు సుధ రాజకీయ నేపథ్యం..!
మహిళా దినోత్సవం ప్రత్యేకం






*చంద్రగిరి, మార్చి 9 ప్రభాతవార్త:*

తాను ఎంచుకున్న మార్గంలో ఎదురయ్యే పెను సవాళ్ళను అధిగమించేందుకు కొటాల మాజీ సర్పంచ్, టిడిపి మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి సింగు సుధ పోరాట పటిమలో ఉక్కు సంకల్పంతో ముందుకు సాగే తత్వం నేటితరం రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలుస్తున్నది. మహిళా దినోత్సవ శుభాకాంక్షలతో.. కొటాల గ్రామానికి చెందిన సింగు సుధ సమాజానికి తనవంతుగా ఎంతో కొంత సేవ చేయాలనే సత్సంకల్పంతో 2010లో భారత్ నిర్మాణ్ వాలంటీర్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఆ మేరకు ఆమె చేసిన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం 2012లో గ్రామరత్న అవార్డును నాటి అపార్డ్ కమీషనర్ చంద్రమౌళి, 2013లో ఉత్తమ వాలంటీర్‌గా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి నితిన్‌చంద్ర చేతులమీదుగా అందుకున్నారు. ఈ నేపధ్యంలో నాటి మంత్రి గల్లా అరుణకుమారి ఆశీస్సులతో 2013లో కొటాల సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన ఆమె ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా గ్రామానికి సురక్షిత మంచినీటిని అందించారు. మూడు పర్యాయాలు ఉత్తమ సర్పంచ్‌గా ఎంపికైన ఆమె 2016లో మహిళా సాధికారతపై ఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి సదస్సులో నాటి మహిళా కమీషనర్ లలితకుమార్ మంగళ్ చేతుల మీదుగా ఉత్తమ మహిళా అవార్డును అందుకున్నారు.

మారిన రాజకీయ పరిస్థితుల నేపధ్యంలో 2018లో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీలో చేరారు. సరిగ్గా ఈ సమయంలోనే చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షుడు పులివర్తి నాని చంద్రగిరి టిడిపి అభ్యర్థిగా బరిలో నిలిచారు. అదేవిధంగా తన భర్త విజయం కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న పులివర్తి సుధారెడ్డి నాయకత్వంలో పులివర్తి దంపతుల ఆశీస్సులతో టిడిపి విజయం కోసం సింగు సుధ విస్తృత ప్రచారం చేశారు. ఇదిలా వుండగా ఎంపిటిసి ఎన్నికలలో పోటీ చేయడానికి సిద్దమైన ఆమెకు వైసిపి నాయకులు కనీసం నామినేషన్ వేయడానికి సైతం అనేక ఇబ్బందులు కలిగించారు. నామినేషన్ దాఖలు చేసినప్పటికీ తెలుగుదేశం పార్టీ ఎన్నికలను బహిష్కరించడంతో అందరూ వెనకడుగు వేశారు.

అయితే సింగు సుధ ఏ మాత్రం వెరవక అధికార పార్టీ ఎంపిటిసి అభ్యర్థికి గట్టి పోటీని ఇవ్వడంలో ఒంటి చేత్తో ఎన్నికలను ఎదుర్కొని శభాష్ అనిపించుకున్నారు. నాటి నుండి పులివర్తి దంపతుల అడుగుజాడల్లో నడుస్తూ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ముందుకు సాగుతున్న ఆమెకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు అందిద్దాం..!

# మద్యం మత్తులో హత్య

పుత్తూరు, మార్చి 9 ప్రభాతవార్త :



మద్యం మత్తులో చిన్న పాటి ఘర్షణ జరిగి ఒక వ్యక్తి తన, అన్న కుమారుడినే హత్య చేసిన సంఘటన మునిసిపాలిటీలోని చినరాజుకుప్పంలో ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా వున్నాయి. చినరాజుకుప్పం గ్రామంలో బి.మణికంఠ (29)తన తల్లితండ్రులతో కలిసి నివశిస్తున్నాడు. రేణిగుంటలోని ఒక ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నాడు. భార్యతో పాటు రెండేళ్ల వయస్సున్న ఒక బాబు వున్నాడు, భార్య జనని గర్భిణి. ఈ నేపథ్యంలో టైలర్‌గా పనిచేస్తూ తన ఇంటి పక్కనే నివశిస్తున్న బాబాయి వెంకటేష్ ఇంటికి ఆదివారం ఉదయం మణికంఠ వెళ్లాడు. ఉదయం నుంచి ఇరువురూ మద్యం సేవిస్తున్నారు. మద్యం మత్తులో ఇరువురి మధ్య గొడవ జరిగింది. దాంతో వెంకటేష్ రోకలి బండతో మణికంఠ తలపై కొట్టారు. తీవ్ర రక్త స్రావం కావడం, మద్యం సేవించి వుండడం వల్ల మణికంఠ అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. సాయంత్రం సమయంలో తల్లి పక్కింటికి వెళ్లి చూడగా తల నుంచి రక్తం కారుతూ స్పృహ తప్పి పడి వున్న కుమారుడు కనిపించడంతో 108కు సమాచారం అందించారు. స్థానిక ప్రభుత్వాస్పత్రికి తీసుకొచ్చేటప్పటికే మణికంఠ మృతి చెందాడు. ఎస్ఐ ఓబయ్య సంఘటనా స్థలానికి వెళ్లి వెంకటేష్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# దీన నారాయణులకు అన్న ప్రసాదం

చిత్తూరురూరల్, మార్చి9 ప్రభాతవార్త:

చిత్తూరు పట్టణంలో సంచరించు దీననారాయణులకు, ప్రభుత్వాసుపత్రిలోని రోగుల సహాయకులకు గిరింపేటలోని శ్రీ సత్యసాయి సేవాసదన్ భక్తులు ప్రతిరోజు పిడికెడు బియ్యం పక్కన పెట్టుకొని వండిన పులిహోర, పెరుగన్నం, లెమన్‌రైస్, అరటిపండ్లను అందజేసారు. ఈ సేవా కార్యక్రమంలో సేవాదళ్ సభ్యులు గజేంద్రరెడ్డి, శివప్రకాష్, శ్రీనివాసన్, అనంతపద్మనాధం, ద్రాక్షాయణి తదితరులు పాల్గొన్నారు.

## మహిళాభ్యుదయమే సమాజ పురోగతి :యుటిఎఫ్

తొట్టంబేడు, మార్చి 9 ప్రభాతవార్త:



మహిళాభ్యుదయమే సమాజ పురోగతికి మూలం అని యుటిఎఫ్ జిల్లా మహిళా కమిటీ కన్వీనర్ ఎం.జయంతి అన్నారు. మహిళాభ్యుదయమే సమాజ పురోగతికి మూలం అని ఆమె మాట్లాడుతూ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం స్థానిక పెండ్లిమండపం వద్ద ఉన్న కైకాల వారి కళ్యాణ మండపంలోనిర్వహించిన సమావేశంలో ఆమె తెలిపారు. ఈసందర్భంగా జిల్లా కార్యదర్శి వై.విజయశ్రీ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ మహిళలు తమ తమ రంగాల్లో ఆశించిన పురోభివృద్ధి సాధించలేకపోతున్నారని, ఇందుకు కారణం వారికి స్థిరమైన లక్ష్యం లేకపోవడమేనని తెలిపారు. సామాజిక నేపథ్యంలో మహిళల పాత్ర పరిమితమైనప్పటికీ ఆధునిక సమాజానికి తగ్గట్లుగా అవకాశాలను అందిపుచ్చుకుని మహిళలు ముందడుగు వేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి ఎ.పద్మజ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి పారిశ్రామిక వేత్తలుగా ఎదిగే వరకు మహిళలకు పుష్కలమైన అవకాశాలు ఉన్నాయని వారితో పాటు విదేశాలల్లో సైతం అనేక రంగాల్లో మహిళలు రాణిస్తున్నారన్నారు. అనంతరం యుటిఎఫ్ మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి మెమెంటోలను అందించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు, రాష్ట్ర కౌన్సిలర్ సునీల, జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, పూర్వ జిల్లా సహాధ్యక్షుడు సూర్యప్రకాష్, పూర్వ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, ఐక్య ఉపాధ్యాయ కన్వీనర్ మునెయ్య, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ కె.భక్తవత్సలం, 8 మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అధిక సంఖ్యలో మహిళా మరియు పురుష ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఎంఎల్ఏపై విమర్శలు చేస్తే తిరుబాటు తప్పదు!

శ్రీకాళహస్తి, మార్చి 9 ప్రభాతవార్త :




బొజ్జల అంటే టిడిపి. బొజ్జల అంటే నమ్మకం అని ఎంఎల్ఏపై విమర్శలు చేస్తే తిరుగుబాటు తప్పదని తెలుగు మహిళలు కృష్ణవేణి, సుమతి, సుప్రజ, కుమారిలు అన్నారు. పార్టీ కార్యాలయం లో తెలుగు మహిళలు ఏర్పాటు చేసిన సమావేశంలో వీరు మాట్లాడుతూ నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ బొజ్జల కుటుంబం గుర్తుకు వస్తుందని తాను పార్టీ ఆవిర్భావం నుంచి టిడిపిలో ఉన్నారని చెప్పుకునే ముందు ఎస్సీవీ ఎన్ని పార్టీలు మారారనే విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. బొజ్జల సుధీర్‌రెడ్డిపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే టిడిపి శ్రేణుల నుంచి ప్రత్యక్ష తిరుగుబాటు తప్పదన్నారు

## మానవత్వాన్ని చాటుకున్న నాగేషం

రేణిగుంట మార్చి 9 ప్రభాతవార్త :



రేణిగుంట పంచాయతీ ప్రథమ పౌరుడు నాగేషం రేణిగుంట జ్యోతి నగర్ వద్ద వెంకటేష్ (35) అనే అనాధ వ్యక్తికి ఆదివారం వైద్య సేవలు చేయించి అందరి మన్ననలు పొంది భేష్ నాగేషం అనిపించుకున్నారు. తమిళనాడు రాష్ట్రం తిరుత్తణికి చెందిన వెంకటేష్ ఎవరూ లేని అనాధగా చెప్పుకున్నాడు. ఇతని రెండు కాళ్లకు దెబ్బలు తగిలి బాగా సెప్టిక్ అయ్యి నడవలేని స్థితిలో జ్యోతి నగర్ నాగాలమ్మగుడి వద్ద ఉంటున్నారు. సమాచారం తెలుసుకున్న సర్పంచ్ నాగేషం హుటాహుటిన అక్కడకు చేరుకొని ఆ వ్యక్తికి ప్రథమ చికిత్స చేయించి 108 అంబులెన్స్‌లో మెరుగైన చికిత్స కోసం రుయా ఆసుపత్రికి పంపి మానవత్వాన్ని చాటుకున్నారు.

## చివరి మజిలీలో కూడా తప్పని కష్టాలు

కేవీబీ పురం, మార్చి 9 ప్రభాతవార్త:

మనిషి బతికినంత కాలం కష్టాలు కన్నీళ్ళతో ప్రయాణం చేస్తారు. అయితే మనిషి మరణించిన తరువాత ఎటువంటి చింత (కష్టాలు) లేకుండా సాగవలసిన చివరి మజిలీలో కూడా ఈ గ్రామ ప్రజలను కష్టాలు వెంటాడటం చూస్తుంటే చూపరులు సైతం కంటతడి పెట్టాల్సిన దీనగాథ కేవీబీ పురం మండలంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా... కేవీబీ పురం మండలంలోని పెరిందేశం ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న సుమారు 7 వందల కుటుంబాలు ఉన్నాయి. అయితే ఈ గ్రామంలో ఎవరైనా చనిపోతే శ్మశనానికి తీసుకుని వెళ్ళడానికి దారి సమస్యతో పాటు, ముళ్ళ చెట్లు విపరీతంగా పెరిగిపోవడంతో శ్మశానం అడవిని తలపిస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ముళ్ళ పొదల మధ్య మృతదేహాలను తీసుకెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని ఎస్సీ కాలనీ వాసులు అంటున్నారు. శనివారం ఎస్సీ కాలనీకి చెందిన వ్యక్తి మృతి చెందడంతో మృతదేహాన్ని శ్మశనానికి తీసుకెళ్ళడానికి ముళ్ళ కంపలపై అష్ట కష్టాలు పడుతూ చివరి యాత్ర సాగించారు. ఇప్పటికైనా అధికారులు తమ సమస్యను పరిష్కరించాలని, లేని పక్షంలో తమ సమస్య పరిష్కారం అయ్యే వరకు శ్మశానంలోనే నిద్రిస్తామని గ్రామస్తులు ఆరోపించారు.

## మార్కెట్లోకి హైలెక్స్ బ్లాక్ ఎడిషన్ విడుదల

తిరుపతి విద్య,మార్చి 9 ప్రభాతవార్త :

టయోటా కిర్లోస్కర్ మోటార్ సంస్థ నూతనంగా తయారుచేసిన హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌ను శనివారం మార్కెట్లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ సేల్స్ సర్వీస్‌యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ వరీందర్ వాధ్వా మాట్లాడుతూ అత్యాధునిక హంగులతో ఈ వాహనం రూపొందించామని తెలిపారు.

## ఉచిత ఫ్రెష్ కార్డులను అందిస్తున్న ఫ్రెష్‌బస్

తిరుపతివిద్య, మార్చి 9 ప్రభాతవార్త :

మహిళా దినోత్సవం పురస్కరించుకుని ప్రారంభించిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా, మార్చి 7 మరియు 8 తేదీలలో తమ అన్ని (హైదరాబాద్,తిరుపతి, గుంటూరు,విజయవాడ, బెంగళూర్) మార్గాల్లో ఫ్రెష్‌బస్‌లో ప్రయాణించే మహిళలకు ఉచిత ఫ్రెష్ కార్డులను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఆఫర్ ఫ్రెష్‌బస్ వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా బుక్ చేసుకునే మహిళలకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఫ్రెష్‌బస్ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ సుధాకర్‌రెడ్డి చిర్రా మాట్లాడుతూ ఫ్రెష్‌బస్ ప్రజలకు రవాణాను అందించడమే కాదు, వారి మాట వింటుంది అని, మహిళా ప్రయాణికుల నుండి అభిప్రాయాలను తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు

శ్రీకాళహస్తి,మార్చి 9 ప్రభాతవార్త:



సమాజంలోని పేద మధ్య తరగతి ప్రజల సమస్యల పరిష్కారానికి ఏక్తా యాంటి కరప్షన్ సంస్థ పని చేస్తుందని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మీర్ బర్కత్ అలి హష్మీ అన్నారు. ఆదివారం ఆయన శ్రీకాళహస్తిలో స్థానిక ఏక్తా యాంటి కరప్షన్ సంస్థ సభ్యులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ముస్లింలకు చట్టాలపై అవగాహన లేకపోవటంతో అవస్థలు ఎదుర్కొంటున్నారు. పీడిత ప్రజలను ఆదుకోవటానికి యాంటి ఏక్త కరప్షన్ సంస్థ పని చేస్తుందన్నారు. ఆయనకు స్వాగతం చెప్పిన వారిలో చిత్తూరుజిల్లా అధ్యక్షులు లాల్‌బాషా,మీడియా జిల్లా మీడియా అధ్యక్షులు పి.యాసిన్‌ల సారధ్యంలో స్వాగతం పలికారు. కాగా ఆయనతో మౌలానా సాహెబ్, మీర్జాన్‌సాహెబ్,అన్వర్, సిపిఎంపార్టీకి చెందిన రషీద్, ఎస్ఆర్ రఫీ, రిజ్వాన్‌రఫీ, సర్దార్ మహమ్మద్,చాంద్‌బాషా తదితరులు న్నారు.

## 14న జనసేన సభను విజయవంతం చేయండి

శ్రీకాళహస్తి,మార్చి 9 ప్రభాతవార్త:



ఈ నెల 14న పిఠాపురంలో జరిగే జనసేన ఆవిర్భావ దినోత్సవానికి శ్రీకాళహస్తి నుంచి భారీ ఎత్తున్న హాజరుకావటానికి నాయకులు ప్రయత్నిస్తున్నారు. ఆదివారం ఆ మేరకు జిల్లా కార్యదర్శి కొట్టె సాయి సారధ్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ నెల పిఠాపురంలో జరిగే ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయటానికి శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం నుంచి భారీ ఎత్తున తరలాలని కొట్టె సాయి పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య, నాయకులు కుమార్, మహేష్, గరికపాటి చంద్ర, ప్రతాప్, పగడాల సుధాకర్, నక్క ప్రసాద్, అరిగల వేణు, ఈర్ల చిరంజీవి,ఢిల్లిబాబు,పసుపులేటినవీన్ లీలాధార్, బాలాజి, లోకేష్ కాపునాడు నాయకులు హాజరయ్యారు.

## గుత్తి వారి పల్లెలో పట్టపగలే వీధిలైట్లు!

రేణిగుంట మార్చి 9 ప్రభాతవార్త:



రేణిగుంట మండలం గుత్తివారిపల్లె పంచాయతీలో వీధిలైట్లు ఆదివారం పట్టపగలే వెలుగుతూ పగలే వెన్నెలాయే అన్న చందాన ఉంది పరిస్థితి. పంచాయతీలో పారిశుద్ధ్యనికి, బ్లీచింగ్ చల్లడానికి నిధులు ఉండవు. కానీ పట్టపగలే వీధిలైట్లు వేసి కరెంటు బిల్లు కట్టడానికి పంచాయతీ వద్ద నిధులు ఎక్కడ నుండి వస్తున్నాయో అర్థం కావడం లేదని గ్రామస్తులు వ్యాఖ్యానిస్తున్నారు. వెలిగే లైట్లు రాత్రి పగలు వెలుగుతూనే ఉంటాయి. వెలగని లైట్లు చిమ్మ చీకట్లు వ్యాపించినా వెలగావు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు చొరవ తీసుకొని వెలగనులైట్లను మరమ్మతులు చేయించి, వెలిగే లైట్లు ఉదయం పూట ఆపి కరెంటు బిల్లు తగ్గించాలని గ్రామస్తులు కోరుతున్నారు. చూద్దాం అధికారులు ఎంతవరకు స్పందిస్తారో...

## ఆదాయం మీకు...ముష్టి మాకా!

తిరుపతి విద్య, మార్చి 9 ప్రభాతవార్త:




లైవ్ స్టాక్ ప్రొడక్షన్ ద్వారా ప్రభుత్వానికి రూ.60వేల కోట్లు జీడీపీ వస్తుంటే శ్రమిస్తున్న వెటర్నరీ జూడాలకు కేవలం రూ.7వేలు ముష్టి వేయడం దారుణమని పశువైద్య విద్యార్థులు ఆవేధన వ్యక్తం చేశారు. గౌరవ వేతనం పెంపుకోసం తరగతులను బహిష్కరించి నిరసనలు వ్యక్తం చేస్తున్న జూడాల సమ్మె 35వరోజు చేరింది. ఈ సందర్భంగా వారు స్టైఫండ్ సమస్యపై ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా వెటర్నరీ రంగం ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం, ప్రభుత్వం అందిస్తున్న గౌరవేతనంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని అని రంగాలకు ధీటుగా ప్రభుత్వానికి రూ.60వేల కోట్లు జీడిపి వస్తున్నా దారుణంగా వ్యహరిస్తోందన్నారు. తమ ఆత్మ గౌరవాన్ని కించ పరిచేలా వ్యవహ రిస్తున్న ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా ఇప్పటికే అలిపిరి పాదాల చెంత శ్రీవారికి మొరపెట్టుకున్నామనితెలిపారు.సోమవారంచర్చిదగ్గరకు వెళ్లి తమగోడును విన్నవించుకుంటామని చెప్పారు.

## అంబేడ్కర్ వర్సిటీని ఏర్పాటు చేయాలి

తిరుపతి విద్య, మార్చి 9 ప్రభాతవార్త:




రాష్ట్రంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్సిటీని తక్షణం ఏర్పాటు చేయాలని అంబేడ్కర్ వర్సిటీ విద్యార్థులు, అధ్యా పకులు, సిబ్బంది డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ఎదుట పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా స్టడీసెంటర్ కోర్డినేటర్ డాక్టర్ వై మల్లికార్జున మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలు విడిపోయి 11 ఏళ్ల పైబడినా ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్సిటీ ఏర్పాటు చేయకపోవడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వేణు గోపాల్‌రెడ్డి, ఆర్ట్స్ కళాశాల అంబేడ్కర్ స్టడీసెంటర్ విద్యార్థులు, ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో శ్రీకాళహస్తి విద్యార్థిని ప్రతిభ

శ్రీకాళహస్తి, మార్చి 9 ప్రభాతవార్త :




ఉమెన్స్ సౌత్ ఇండియన్ కప్-2025 కరాటే పోటీల్లో ప్రతిభ చూపించి తన సత్తాచాటి శ్రీకాళహస్తి పట్టణం క్రీడలకే కాకుండా కరాటేలో కూడా ఏమాత్రం తీసిపోమని ఓ విద్యార్థిని తన సత్తాచాటి నిరూపించింది. చెన్నైలోని ఐసిఎఫ్ హైయర్ సెకండరీ స్కూల్‌లో నిర్వహించిన ఉమెన్స్ సౌత్ ఇండియన్ కప్ కరాటే పోటీల్లో శ్రీకాళహస్తి కొత్తపేటకు చెందిన కె.సతీష్, కె.హిమబింధుల కుమార్తె కె.రోషిణి ప్రథమ బహుమతిగా సైకిల్‌ను, ప్రశంసాపత్రాన్ని అందుకుని శ్రీకాళహస్తి పట్టణ కీర్తిని చాటింది. పట్టణంలోని కొత్తపేటలోని స్వామివివేకానంద ఉన్నత పాఠశాలలలో నాలుగో తరగతి చదువుతోంది. విద్యార్థిని కరస్పాండెంట్ జితేంద్ర తదితరులు అభినందనలు తెలిపారు.

# తిరుపతి డివిజన్

## ఎన్‌హెచ్‌ఆర్ఎస్‌జెసి రాష్ట్ర కార్యదర్శిగా రమేష్‌బాబు



తిరుపతి(రవాణ),మార్చి 9ప్రభాతవార్త:

జాతీయ మానవహక్కుల,, సోషల్‌జస్టీస్ కమిషన్ రాష్ట్రకార్యదర్శిగా ఎం.రమేశ్‌బాబు నియమితుల య్యారు. ఆయన ఈ పదవిలో ఏడాదిపాటు కొనసాగుతారు. తనపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ఎన్‌హెచ్‌ఆర్ఎస్‌జెసి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మెహతాబ్‌రాయ్, రాష్ట్ర చైర్మన్ గౌడపేరు చిట్టిబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## బాలికల వసతి గృహానికి వంటపాత్రలు వితరణ

తిరుపతి(రవాణ),మార్చి 9ప్రభాతవార్త:



దాతల సహకారంతో నిర్వహిస్తున్న బాలికల వసతి గృహానికి అవసరమైన వంటపాత్రలు, విద్యార్థినులకు తినే అన్నం గిన్నెలు, పేనాలు, వంట సరుకులు, పెన్సిళ్ళు, నోటుపుస్తకాలు వితరణ చేశారు. ఆదివారం జీవకోనలోని రీల్స్ సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం సంయుక్తంగా ఈ వితరణచేసి ఉదారత చాటుకుంది. ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సేవా కార్యక్రమాల్లో ముందుంది. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి టి.వెంకటేశం శెట్టి, సభ్యులు టి.జయ లక్ష్మి, జగన్నాథనాయుడు, హరినాథ్, జి.రాజా, మునికృష్ణ, రాధాకృష్ణయ్య, గురవయ్య, కె.రాజగోపాలచారి, భాగ్యలక్ష్మి, మొహరున్నీబీ, టి.గోపాల్, వెంకట రమణ, వాసుదేవరెడ్డి పాల్గొని విద్యార్థినులు చక్కగా చదువుకుని తల్లిదండ్రులకు, సమాజానికి ఉపయోగపడాలని కోరారు. 1వతరగతి నుండిఇంటర్‌వరకు వసతి గృహంలో విద్యార్థినులు వసతి పొందుతున్నారని నిర్వాహకుడు కృష్ణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో వసతి గృహం వార్డెన్ హేమావతి, జి.శైలజ, ట్యూటర్స్ జ్యోతి,మోనికా పాల్గొన్నారు.

## ఘనంగా సిల్వర్ ఓక్స్‌థ స్కూల్ వార్షికోవత్సవం

తిరుపతి విద్య, మార్చి 9 ప్రభాతవార్త :



స్థానిక భవానీ నగర్ లోని సిల్వర్ ఓక్స్ థ స్కూల్ వారి 11వ వార్షికోవత్సవం లా ఫీస్ట మహతి ఆడిటోరియం నందు ఆదివారం అత్యంత ఆకర్షణీయంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ కే వీ ఎస్ వాసు విచ్చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు బహుముఖ ప్రతిభ చాటే విధంగా పిల్లలను మన సంస్క ృతీ, సంప్రదాయాలు,సృజనాత్మకత నేర్పుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.యం. జి.శిరీష,ప్రైమరి ఇన్ చార్జ్ బి.లావణ్య,కిండర్ గార్డెన్ ఇన్ చార్జ్ జి. మంజులాదేవి,పి ఆర్ యం కె.హరికృష్ణ,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం మండల అధ్యక్షుడుగా దేవరాజులు గౌడ్

రామచంద్రాపురం, మార్చి 9 ప్రభాతవార్త:



గౌడ సంఘం మండల అధ్యక్షుడు రాచపల్లి దేవ రాజులు గౌడ్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఆది వారం రాయల చెరువు పేటలో జిల్లా కార్యని ర్వాహక అధ్యక్షుడు బాబు గౌడ్ ఆధ్వర్యంలో గౌడ సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో మండల అధ్యక్షుడుగా రాచపల్లి దేవరాజులు గౌడ్,ఉపాధ్యక్షులుగా అరగొండ నరశింహ గౌడ్, జడపల్లి మాతయ్య గౌడ్, కోశాధికారిగా మాదాసు మురగయ్య, కార్యవర్గ సభ్యులను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ సంఘం అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నివశిస్తున్న గౌడ కులస్థులను ఏకతాటిపైకి తీసుకువస్తామన్నారు. ఎన్నికైన కార్యవర్గాన్ని రాష్ట్ర గౌడ్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ తుమ్మల చంగయ్య, రాష్ట్ర గౌడ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ మాదాసు హేమలత, జిల్లా అధ్యక్షుడు చారంజీవి గౌడ్, జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దిండుపాటి కుమారస్వామి గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు గాలేటి చిరంజీవి గౌడ్ తదితరులు అభినందనలు తెలియజేశారు.

## మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

కేవీబీ పురం, మార్చి 9 ప్రభాతవార్త:




మహిళల సాధికారతే లక్ష్యంగా ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం అన్నారు. కేవీబీ పురం మండలంలో పలు చోట్ల అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని రాయపేడు గ్రామంలో సేవా సంస్థ ట్రస్టు చైర్మన్ సెల్వరాజ్ ఆధ్వర్యంలో మహిళలకు ఎమ్మెల్యే ఆదిమూలం చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుబ్రహ్మణ్యం, స్థానిక సర్పంచ్ బాలాజీ, టీడీపీ నాయకులు మల్లికార్జున్‌రెడ్డి, యువ నాయకులు పాలమంగళం రమేష్, అవసరం సురేష్‌రెడ్డి, చెంగారెడ్డి, పరందామ్‌రెడ్డి, మునికృష్ణ, ఏపీఎం చంద్రకళ, పాస్టర్లు అన్బురాజ్, గుణశేఖర్, ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షుడు ప్రవీణ్, అయ్యప్ప పాల్గొన్నారు.

## శివయ్య సేవలో కేంద్ర మంత్రి పూజలు

శ్రీకాళహస్తి,మార్చి 9 ప్రభాతవార్త:



దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి ఆదివారం కేంద్ర మత్స్య, పసుసంవర్ధకశాఖ, పాడిపరిశ్రమ, పంచాయతీరాజ్‌శాఖ లమాత్యులు ఎస్‌పి సింగ్‌భగేల్ కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వరా లయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద వేదపండితులతో ప్రోటోకాల్ ఎఇఒ విద్యాసాగర్‌రెడ్డి, పిఆర్ఓ రవిల సారధ్యంలో స్వాగతం పలికారు.

# అంగన్‌వాడీలకు కూటమి సర్కార్ అండ

- గ్రాట్యుటీ అమలు ఉత్తర్వులపై హర్షం



కోట, మార్చి 9 ప్రభాతవార్త: అంగన్‌వాడీ కార్యకర్తలకు కూటమి సర్కార్ అండగా నిలిచింది. గ్రాట్యుటీని పెంచుతూ ఇచ్చిన ప్రకటనలు జారీ చేయడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో సమస్యలు పరిష్కరించాలని 45 రోజులు పాటు సమ్మె చేసినా ఫలితం లేకపోయింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గ్రాట్యుటీ పెంపునకు పచ్చ జెండా ఊపడంతో జిల్లాలో వేలాది మంది లబ్ధి పొందనున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యకర్తలు, ఆయాలు, నిత్యం గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు సేవలు, చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నారు. ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు అందించడంలో నిరంతరం పనిచేస్తుంటారు. ఇన్ని సేవలందిస్తున్న అంగన్‌వాడీలపై గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి ఇబ్బందులకు గురిచేసిందని వారి ఆవేదనగా ఉంది. సకాలంలో జీతాలు ఇవ్వకపోవడం, సమస్యలు పరిష్కరించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సమ్మెలో మంత్రులు, అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలతో పలుదఫాలు చర్చలు జరిపి గ్రాట్యుటీకి సంబంధించి కేంద్రానికి లెటర్ రాస్తామని చెప్పి మోసం చేశారని వారి ఆరోపణ. ఉద్యోగ విరమణ సమయంలో ఇచ్చే గ్రాట్యుటీ కార్యకర్తలకు రూ.50 వేల నుంచి లక్ష రూపాయల వరకు పెంచాలని, సహాయకులకు రూ.60 వేలకు పెంచాలని అంగన్‌వాడీలు డిమాండ్ చేసినా పట్టించుకోలేదు. అధికారంలోకి వచ్చిన కూటమి సర్కార్ 9 నెలల్లోనే గ్రాట్యుటీ హామీ అమలు చేయడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## గత ప్రభుత్వంలో సీఎం సహాయనిధి ఇవ్వలేదు : ఎమ్మెల్యే



వెంకటగిరి, మార్చ్ 9 ప్రభాతవార్త: గత వైసిపి ప్రభుత్వం లో పేదలకు సీఎం సహాయ నిధి నుండి లక్ష రూపాయలు కూడా ఇవ్వలేదని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి లోనే ఆయన నివాస గృహంలో నియోజకవర్గానికి చెందిన 50 మందికి 54 లక్షల రూపాయల సీఎం సహాయని చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. పేదలను గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం పేదల కోసం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కెవికె.ప్రసాద్ నాయుడు, పార్టీ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, చంద్రమోళి రెడ్డి, మంకు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు గంగ కాలవలో గుర్తు తెలియని శవం



బాలాయపల్లి, మార్చ్ 9 ప్రభాతవార్త: మండలంలోని కామకూరు గ్రామ సమీపంలోని తెలుగు కాలువలో గుర్తుతెలియని వ్యక్తి శవాన్ని గ్రామస్తులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. 45 సంవత్సరాల వయసు ఉన్న వ్యక్తి ప్యాంటు షర్టు ధరించి ఉన్నాడు. శవం కాలువలో కొట్టుకొచ్చినట్లు పోలీసులు భావిస్తున్నారు. శవం తాలూకాకు సంబంధించిన వారు ఉంటే పోలీసులను సంప్రదించాలనిసిఐ ఏవి రమణ, ఎస్సై కామినేని గోపి తెలిపారు.

## 87 వేల రూపాయల చెక్కు పంపిణీ



బాలాయపల్లి, మార్చి 9 ప్రభాతవార్త మండలంలోని కడగుంట గ్రామానికి చెందిన బూతు ప్రశాంత్‌కు 87,455 సీఎం సహాయనిది చెక్కు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతుండగా సీఎం సహాయ నిధి నుండి అందజేశారు. ఎమ్మెల్యే రామకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

## పేదలకు నివేశ స్థలాల పట్టాలు పంపిణీ



వెంకటగిరి, మార్చి 9 ప్రభాతవార్త : మండలంలోని గుండ్లసముద్రం గ్రామ గిరిజన కాలనీలోని పలువురుకు నివేశ స్థలాల పట్టాలలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పంపిణీ చేశారు. పేదల గృహాల నిర్మాణ పనులు కూడా ఆయన భూమి పూజ చేశారు. పేదలందరికీ సొంత ఇంటికి కలనెరవేరుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎస్ ఎస్ ఆర్ నాయుడు, మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కెవికె ప్రసాద్ నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు చంద్రమోళిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు పోలీసులుచే కార్డెన్ సెర్చ్

- సుమారు 130 ఇళ్ళ లో పోలీసులు ఆకస్మిక తనిఖీల
- ఎటువంటి ధ్రువ పత్రాలు లేని 13 బైక్ లు స్వాధీనం



గూడూరు, మార్చి 9 ప్రభాతవార్త: నేర నియంత్రణ లో భాగంగా తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాలు మేరకు గూడూరు డిఎస్పి గీతా కుమారి సూచనలతో గూడూరు పట్టణం ఒన్ టవున్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఆరుంధతివాడలో వన్ టవున్ సిఐ శేఖర్ బాబు ఆధ్వర్యంలో ఒన్ టవున్ ఎస్సైలు తిరుపతయ్య, వెంకయ్య, 2 టవున్ ఎస్సై, పోలీసు సిబ్బంది తెల్లవారు ఝామున కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్డెన్ సెర్చ్ లో సుమారు 130 ఇళ్ళలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కొందరి వద్ద ఎటువంటి ధ్రువ పత్రాలు లేని 13 బైక్‌లును గుర్తించి వాటిని స్వాదీనం చేసుకున్నారు. మత్తు పదార్థాలు వాడడం, రవాణా చేయడం, కలిగి వుండడం నేరమని, ఇదే సమయంలో నేర ప్రవృత్తి తో జీవితాలు నాశనం చేసుకోవద్దని,సమాజంలో శాంతి యుతంగా జీవించాలని చట్టాలను ఎవరైనా అతిక్రమించితే కఠినంగా శిక్షలు వుంటాయని పోలీసులు నిరంతరం పర్యవేక్షిస్తూ వుంటారని పోలీసులు తెలియచేసారు.

## కుంభాబిషేక వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే



నాయుడుపేట మార్చి 9 ప్రభాతవార్త: నాయుడుపేట మండలంలోని తిమ్మాజికండ్రిగ గ్రామంలో నూతనంగా వెలసియున్న వేణుగోపాలస్వామి ఆలయ కుంభాబిషేక వేడుకలను ఆలయ నిర్వహకులు, గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈకుంభాబిషేక వేడుకలకు సూళ్ళూరుపేట మాజీఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పాల్గొన్నారు. అనంతరం ఆయన స్వామి,అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయకమిటి సభ్యులు మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు స్వామి, అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట కలికి మాధవరెడ్డి, ఒట్టూరు కిషోర్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

## పాలూరుకు నివాళర్పించిన మాజీ ఎమ్మెల్యే



నాయుడుపేట, మార్చి 9 ప్రభాతవార్త: పెళ్ళకూరు మండలం పాలచ్చూరు గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు పాలూరు మురళిరెడ్డి గతకొంత కాలంనుండి అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతిచెందారు. సమాచారం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆదివారం ఆపార్టీ నాయకులతో కలిసి పాలచ్చూరు గ్రామానికి చేరుకొని మురళిరెడ్డి మృతదేహనికి పూలమాలలు వేసి నివాళర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట కట్టా కమలాకర్‌రెడ్డి,మద్దాలి సోమశేఖర్‌రెడ్డి, కలికి మాధవరెడ్డి,ఒట్టూరు కిషోర్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

# గూడూరు డివిజన్

## మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శిగా సుబ్రహ్మణ్యంరెడ్డి



కోట, మార్చి 9 ప్రభాతవార్త : గూడూరు నియోజకవర్గంలోని గునపాడుకి చెందిన ఎస్.సుబ్రహ్మణ్యం రెడ్డిని రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో ఆయన అమరావతిలోని వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యంరెడ్డి మాట్లాడుతూ తనకు ఇచ్చిన పదవికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. అదేవిధంగా రాష్ట్ర మేధావుల సంఘం అధ్యక్షుడు ఈశ్వర్ ప్రసాద్‌రెడ్డికి, నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డికి, ఎంఎల్‌సి మేరిగ మురళీధర్, తిరుపతి ఎంపీ గురుమూర్తికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## రాయితీపై వ్యక్తిగత వ్యవసాయ పరికరాలు

కోట, మార్చి 9 ప్రభాతవార్త: రైతులకు కూటమి ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ సబ్‌మిషన్ (ఎస్ఎంఎఎం) కింద 50 శాతం రాయితీతో వ్యక్తిగతం గా వ్యవసాయ పరికరాలు అందజేయనున్నట్లు మండల వ్యవసాయాధి కారి నిరంజన్‌కుమార్ చెప్పారు. ఆయన ఆదివారం 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి పవర్ స్ప్రేయర్లు, ట్రాక్టర్‌తో నడిచే బూమ్, స్వయంచోదక యంత్రాలు బ్రష్ కట్టర్లు, పవర్ టెల్లర్లు ఇస్తారని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, మహిళా సన్న చిన్నకారు రైతులు 5 ఎకరాల కంటే తక్కువ పొలం కలిగిన వారు గత ఐదేళ్లుగా ఎలాంటి లబ్ధి పొందని వారు అర్హులని చెప్పారు. పట్టాదారు పాస్ పుస్తకం కలిగిన ఈ-పంటలో నమోదైన వారు అర్హులని తెలిపారు. కుటుంబానికి ఒక్క లబ్ధిదారునికే అర్హత ఉంటుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ రైతులు మాత్రం కుల ధ్రువీకరణ పత్రం సమర్పించాలని తెలిపారు. ఈ నెల 25వ తేదీలోగా ఆన్‌లైన్‌లో రైతు సేవా కేంద్రాలకు వెళ్లి ఆధార్‌కార్డు, పట్టాదార్ పాస్‌పుస్తకం తీసుకెళ్లి నమోదు చేయించుకోవాలని కోరారు.

## నివాస ధృవీకరణ పత్రాలను జారీ చేయాలి

- శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి



శ్రీకాళహస్తి,మార్చి 9 ప్రభాతవార్త: నిరుపేదలకు అండగా ఉండే మన కూటమి ప్రభుత్వం శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని కొన్ని ప్రాంతాల్లో దీర్ఘకాలంగా నివాసముంటున్న వారికి నివాస ధృవీకరణ పత్రాలను జారి చేయాలని స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి శాసనసభలో ప్రస్తావించారు. ఆదివారం ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని నిరుపేదలకు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను అమలుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఎన్నో సమస్యలు కాపురం చేస్తున్నా యని ఆవేదన వ్యక్తం చేసారు. ముఖ్యంగా సుమారురెండు దశాబ్దాలుగా శ్రీకాళహస్తి పట్టణంలోని కొండమిట్ట, ఎన్‌టిఆర్ నగర్,కైలాసగిరి కాలనీల్లో పక్కా గృహాలు నిర్మించుకొని జీవనం సాగిస్తున్నారు.వారికి ఎలాంటి ఆధారాల్లేద న్నారు. తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హాయంలో కూడా ప్రయత్నించారు. కానీ రెవెన్యూశాఖ అదికారులు వారికి నివాస ధృవీకరణ పత్రాలు అందించుటకు నిరాకరిస్తున్నారన్నారు. తాను ఎన్నికల ప్రచారానికి వెళ్ళినపుడు ఈ సమస్య తన దృష్టికి వచ్చిందన్నారు. నివాసమున్న నిరుపేదలకు పట్టాలివ్వాలని గతంలో తెలుగుదేశం పార్టీకి చెందిన చైర్మెన్ పేట రాధారెడ్డి అమరణ దీక్ష కూడా చేసారన్నారు. కాబట్టి ప్రభుత్వం స్పందించి పదేళ్ళకు పైబడి నివాసమున్న ప్రతి ఇంటికి నివాస ధృవీకరణ పత్రాలను అందిస్తే నిరుపేదలకు అనుకూలంగా ఉంటుందని సుదీర్‌రెడ్డి అభిప్రాయపడ్డారు.అదే విధంగా మహాశివరాత్రి బ్రహోత్సవాలు అధికారుల సమన్వయంతో అద్భుతంగా జరిగాయన్నారు.

## కమిషనర్ గారూ... ఈ మురుగుకి పరిష్కారం ఎలా!

-పైన హోటల్స్ మురుగు వ్యర్థాలతో ఇళ్ళ మధ్యలోని కాలువలో నిలిచిపోతున్న నీరు



కాలువ నిండిపోయి బయటకు వస్తున్న మురుగునీటి

శ్రీకాళహస్తి,మార్చి 9 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి పట్టణంలోని సంపతీశ్వరా ఆలయం ఎదురుగా, సంపతీశ్వర వీధిలో మురుగునీటి దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నారు. సాక్షాత్తు ఆర్‌డిఓ కార్యాలయం ఎదుట మున్సిపల్ అధికారుల తప్పిదాలతో హోటల్స్‌కు సంబంధించిన వ్యర్థాలతో కూడిన మురుగు నీరు రోడ్లమీదకు పారుతుంది. ఇక్కడ మున్సిపల్ ఇంజనీర్ల అనాలోచిత ఆలోచనలతో నిర్మించిన మురుగు నీటి కాలువలు సత్ఫలితాలనివ్వలేదు. ఈ దారిన రావాలంటే ముక్కులు మూసుకొని రావాల్సి వస్తుంది. అయితే ఇదేదైనా మారుమూల ఉందా? అంటే లేదు, ప్రధాన రహదారి పక్కనే ఉంది. మున్సిపల్ ఇంజనీర్లు గతంలో రెండు వరుసల నీరు వెళ్ళటానికి పైప్‌లైన్ ఏర్పాటు చేశారు. కానీ పైప్‌లైన్‌లో నీరు సాగటం లేదు, దాంతో రోడ్ల మీదకు పారుతుంది. మురుగు నీటితో పాటు కుళ్ళిన మాంసం, ఆయిల్స్‌తో కూడి వ్యర్థాలు ఇక్కడ నీటితో నిలబడిపోతున్నాయి. ఈ మురుగునీరు దోమలకు ఆవాసనంగా మారి, పురుగులు బయటకు వస్తున్నాయి. మున్సిపల్ ఇంజనీరింగ్, పారిశుద్ధ్య విభాగాలు నిద్రావస్థ నుంచి మేల్కొని కాలువలను పరిశీలించాలని కోరుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్ల మీద మురుగునీటి సమస్యను పరిష్కరించాలని, బ్లీంగ్‌తో ఈ సమస్య పరిష్కారం కాదని వారు కోరుతున్నారు.

# మెట్రో నగరాలకు ధీటుగా వైద్య సేవలు

- 37 సంవత్సరాల మహిళకు విజయవంతంగా అరుదైన శస్త్ర చికిత్స
- ఆస్పత్రి ఎండీ డాక్టర్ మారుతీ కృష్ణ



రోగి నుంచి బయటకు తీసిన క్యాన్సర్ గడ్డ

తిరుపతి హెల్త్ మార్చి 9 ప్రభాతవార్త : బెంగుళూరు, చెన్నై, హైదరాబాదు లాంటి మెట్రో నగరాలకు ధీటుగా శ్రీ మారుతీ ఆస్పత్రిలో అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ మారుతీ కృష్ణ తెలిపారు.స్థానిక బస్టాండ్ సమీపంలోని శ్రీ మారుతీ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో 37 సంవత్సరాల మహిళలకు అరుదైన ఊపిరితిత్తుల శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మారుతీ కృష్ణ మాట్లాడుతూ 37సంవత్సరాల మహిళకు ఆయాసం ఎక్కువగా ఉండడటం, ఎడమచేతి పక్కన ఊపిరితిత్తి పూర్తిగా మూసుకుపోవడంతో బెంగుళూరు నుంచి శ్రీ మారుతీ ఆస్పత్రికి రావడం జరిగిందన్నారు. ఈ మేరకు ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యులు ఊపిరితిత్తిలో క్యాన్సర్ గడ్డ ఉండడం అదేవిధంగా నీరు పేరుకుపోయి ఊపిరి పీల్చుకోవడం కూడా బాగా ఇబ్బందిగా ఉన్నట్లు గమనించారు. వెంటనే ప్రముఖ ఇంటర్నేషనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ నరసింహ బృందం ఆమెకు విజయవంతంగా సర్జరీ చేసి క్యాన్సర్ గడ్డను తొలగించి,గడ్డకట్టిన నీటి పొరలను తొలగించి ఊపిరితిత్తి బాగా పనిచేసే విధంగా శస్త్ర చికిత్స చేశారు. ఆస్పత్రిలో అనుభజ్ఞులైన డాక్టర్లు ఉండడం వలన ఇలాంటి కష్టతరమైన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు డాక్టర్ మారుతీ కృష్ణ తెలియజేశారు. హైదరాబాద్, బెంగుళూరు, చైన్నై నగరాలకు ధీటుగా శ్రీ మారుతీ సూపర్ ఆస్పత్రిలో అనుభవజ్ఞులైన డాక్టర్లు ఉన్నారని, తిరుపతి జిల్లా ప్రజలే కాకుండా రాష్ట్ర, దేశ ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ సర్జన్ అనస్తీసియా వైద్యులు డాక్టర్ మహేష్, ఆస్పత్రి వైద్య బృందం, తదితరులు పాల్గొన్నారు.

## క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రాజ్‌కుమార్



తిరుపతి హెల్త్, మార్చి 9 ప్రభాతవార్త : తిరుపతి క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడుగా కిట్టు ఖాదీ బండార్ అధినేత రాజ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం కరకంబాడి రోడ్డులోని ఓ ప్రైవేట్ పంక్షన్ హాల్‌లో నిర్వహించిన అసోసియేషన్ సర్వ సభ్య సమావేశంలో నూతన అధ్యక్షుడిగా ఆయనను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా అసోసియేషన్ నేతలు వ్యాపార ప్రముఖులు సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ భవన నిర్మాణానికి ఈ సందర్భంగా ఆయన రూ. 10లక్షలు విరాళం ప్రకటించారు. నూతన అధ్యక్షుడిగా ఆదర్శంగా తీసుకుని పలువురు వస్త్ర వ్యాపారులు కూడా తమ వంతు విరాళం ప్రకటించారు. అసోసియేషన్ పూర్వ అధ్యక్షుడు ఆర్‌ఎస్ రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రామ్‌గోపాల్, విద్యాసాగర్‌రెడ్డి, రామ్మూర్తిరెడ్డి, ప్రకాష్, ప్రభాకర్, వీరభద్ర రావు, రాజారెడ్డి, ప్రదీప్, వస్త్ర వ్యాపారులు పాల్గొన్నారు.

## మార్కెట్ స్థలం వినియోగంలో వచ్చేలా చర్యలు



కుప్పం, మార్చి 9 ప్రభాతవార్త : కుప్పం కొత్తపేటలోని మార్కెట్ కాంప్లెక్స్ స్థలం వినియోగంలో వచ్చేలా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. ఆదివారం నిరుప యోగంగా మారిన మార్కెట్ కాంప్లెక్స్‌ను ఆయన స్థానిక నేతలతో కలసి పరిశీలించారు. దాదాపు అరవైకు పైగా దుకాణాలు గల ఈసముదాయంలో కేవలం ఓ పది దాకా దుకాణాల గదులు మాత్రమే ప్రస్తుతం వినియోగిస్తున్నట్లు నేతలు తెలిపారు. కాగా కొత్తపేట కాంప్లెక్స్ స్థలంలో డిఎస్పీ, ఆర్డీఓ కార్యాలయాలు నిర్మిస్తే కొత్తపేట ప్రాంతం అభివృద్ధి చెందుతుందని పలువురునేతలు ప్రభుత్వ విప్ దృష్టికి తీసుకువచ్చారు. కాగా కొత్తపేట ప్రాంత నేతలు అందరూ చర్చించుకుని ఆపై ఏకాభిప్రాయంతో తగిన ప్రతిపాదనలు తీసుకువస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ విప్ కంచర్ల పేర్కొన్నారు. మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, క్లస్టర్ ఇన్‌చార్జ్ సత్యేంద్రశేఖర్, కొత్తపేట ఇన్‌చార్జ్ అప్పు, మాజీ ఎంపిటిసి వరదరాజులు, నేతలు మంజు, మహేంద్ర, సుకుమార్, ఉదయ్, జయమ్మ, బాలాజీ,వాసు,మగి,తిరుమగళ్,రాహుల్, రమేష్, దయాకర్, అస్లం, బిజెపి శివశంకర్ పాల్గొన్నారు.

## టిటిడి సులభశైలి పంచాంగం

-విశ్వావసు నామసంవత్సరం పంచాంగం ఆవిష్కరణ



తిరుమల,మార్చి 9ప్రభాతవార్తప్రతినిధి: అందరికీ అర్థమయ్యేలా, సులభంగా టిటిడి పంచాంగాన్ని ఆస్థాన సిద్ధాంతి తంగిరాల వేంకట పూర్ణప్రసాద్ రూపొందించారు. ఇందులో రాజాధి నవనాయకుల ఫలితాలతోబాటు రాశిఫలాలు, వధూవర గుణమేళనం, వివాహాది సుముహూర్త నిర్ణయాలు, టిటిడిలో నిర్వహించే విశేష ఉత్సవాలు తదితర విషయాలను చక్కగా వివరించారు. ఆదివారం ఒంటిమిట్టలోని కోదండరామస్వామి ఆలయంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, జెఈఓ వీరబ్రహ్మం, ప్రెస్ సేల్స్ వింగ్ ప్రత్యేకాధికారి రామరాజు, డిప్యూటీ ఈఓలు ప్రశాంతి, నటేశ్‌బాబు, గోవిందరాజన్, సెల్వం, సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవితో కలసి విశ్వావసునామ సంవత్సరం పంచాంగాన్ని ఆవిష్కరించారు.

## గంగమ్మ ఆలయానికి విరాళం



తిరుపతి(రవాణ),మార్చి 9ప్రభాతవార్త: తాతయ్యగుంట గంగమ్మ ఆలయాం నిర్మాణానికి అవసరమైన విరాళం దాతలు అందజేశారు. ఆదివారం దాతలు కుంటుమల్ల గౌతమ్ ఒక లక్ష రూపాయలు నగదు విరాళాన్ని టిడిపి నేత మబ్బు దేవనారాయణరెడ్డి ద్వారా గంగమ్మ ఆలయ ఈఓ ఎ.జయకుమార్‌కు అందజేశారు.దాతలకు అమ్మ వారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందించారు.

## వైఎస్ఆర్‌సిపి కుటుంబ సభ్యుల క్షేమమే నా ధ్యేయం

-మాజీ ఎంఎల్ఏ మధుసూధనరెడ్డి



శ్రీకాళహస్తిరూరల్, మార్చి 9 ప్రభాతవార్త: వైఎస్ఆర్‌సిపి కుటుంబ సభ్యుల్లో చిన్న కార్యక్రమానికి అయినా సరే హాజరవుతా అని మాజీ ఎంఎల్ఏ బియ్యపు మధుసూధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం శ్రీకాళహస్తి మండలంలోని ఎంపేడు గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సిపి కార్యకర్త పుల్లూరు దయాకర్‌రెడ్డి సతీమణి పుల్లూరు పల్లవి సీమంతం కార్యక్రమానికి హాజరయ్యారు. ఈసందర్భంగా మాజీ ఎంఎల్ఏ మాట్లాడుతూ వైఎస్ఆర్‌సిపి కుటుంబసభ్యుల్లో జరిగే చిన్న కార్యక్రమానికి సైతం హాజరై వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటానని తెలిపారు.కార్యక్రమంలో ఎంపేడు వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలు జంగాలపల్లి శ్రీనివాసులురెడ్డి, పుల్లూరు రాజేంద్రప్రసాద్‌రెడ్డి, నాగోలు భాస్కర్‌రెడ్డి, నాగోలు సురేష్‌రెడ్డి, నాగోలు ప్రసాద్‌రెడ్డి, పి.రాజేష్, ఎం.పాపయ్యయాదవ్, నెల్లూరు ప్రతాప్, పుల్లూరు చెంగారెడ్డి, ఆర్.చెంచయ్యనాయుడు, కోటేశ్వరరావునాయుడు, ఇనగలూరుసర్పంచ్ చెలికం నాగరాజురెడ్డి, వైఎస్ఆర్‌సిపి మండల యువత కన్వీనర్ రెడ్డిపల్లి, సర్పంచ్ సురేంద్రయాదవ్, పులికొండ ఈశ్వరయ్య, మనవాసి ప్రసాద్‌యాదవ్, జగ్గరాజుపల్లి.శివకుమార్, వెంకటగిరి కౌన్సిలర్ కందాటి రాజారెడ్డి, నరేష్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు ఆత్మీయ సత్కారం




తిరుపతిలో మహిళ ఎస్ఐగా పలు రకాలుగా ప్రజలకు సేవలందించిన సుమతిని మహిళ దినోత్సవాన ఆత్మీయ సత్కారం చేశారు.

ప్రభాతవార్త-తిరుపతి

## బీఎంఎస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



తిరుపతిహెల్త్, మార్చి 9 ప్రభాతవార్త : సరస్వతి శిశు మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ డైరెక్టర్ జీపాలెం తేజోవతి హాజరైయ్యారు. కార్మిక క్షేత్రంలో కూడా మహిళలు సాధికారత యొక్క ఆవశ్యకతను గుర్తించి వివరించారు. ఈ రోజు అన్ని రంగాల్లో మహిళలు అభ్యున్నతి ఉన్నప్పటికీ మహిళా సాధికారత పరిపూర్ణమంగా సాధించాలన్నారు. చట్ట సభల్లో 33 శాతం సాధించడానికి 75 ఏళ్ళు పట్టిందని గుర్తు చేశారు. ట్రేడ్ యూనియన్ రంగంలో ఇంకా చాలా వెనుకబడి ఉన్నామన్నారు. సమాన వేతనం సాధించవలసిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా మహిళలకు మొక్కలను అందించారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ స్విమ్స్ అధ్యక్షులు సుమతి, అంబులక్ష్మి లాయర్ శ్యామల తదితరులు పాల్గొన్నారు.